క్లుప్తంగా

యువత పోరుకు తరలిన నాయకులు



విజయపురం: తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎదుట మంగళవారం జరిగిన యువత పోరుకు విజయపురం, వడమాలపేట మండల నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సురేష్‌రాజు, కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, శివరాజు, ఉమాపతి, చంద్రారెడ్డి, రమేష్, గాంధీ, నందయ్య, కమల, సుదీర్‌రెడ్డి, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

సులువుగా అర్థమయ్యేలా విద్యాబోధన

పాలసముద్రం: ప్రాథమిక స్థాయిలోని పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో సీఆర్‌సీ పరిధిలోని టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యాసామర్థ్యాల పరంగా వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు

పుత్తూరు: పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం, తగిన ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, భారీ జరిమానాతో పాటు చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో తక్కువ ధరతో గుడ్డ సంచులను విక్రయించాలని సూచించారు. షాపు యజమానుల అభిప్రాయాలను స్వీకరించారు. ఇకపై పట్టణంలో ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో షాపు యజమానులు, పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి



సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య

పుత్తూరు: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య సూచించారు. కళాశాలలో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం నేర ప్రవృత్తిని ప్రేరేపిస్తుందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైతే విలువైన జీవితం ఛిద్రం అవుతుందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలలో ఈగల్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాసులు, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశోధనల్లోనూ మహిళల ముందడుగు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్

నగరి: పరిశోధనల్లోనూ మహిళలు ముందడుగు వేస్తున్నారని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వేణుగోపాల్ అన్నారు. కళాశాలలో బుధవారం జంతుశాస్త్ర విభాగం వారు ఏర్పాటు చేసిన ‘సైన్స్‌లో మహిళలు’ అనే సెమినార్‌లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిశోధనల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు, వారు ఎదుర్కొంటున్న అడ్డంకులను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ సైన్స్‌లో మహిళల కీలక పాత్రను తెలియజేశారు. అతిథులుగా విచ్చేసిన ముగ్గురు ప్రసిద్ధ రిసోర్స్ పర్సన్లు డాక్టర్ ఎం.తులసి అల్జీమర్స్ వ్యాధిపై తన పరిశోధనను పంచుకున్నారు. డాక్టర్ పి.సుశీల మూర్ఛకు సంబంధించిన తన పరిశోధనను వివరించారు. డాక్టర్ ఎ.సుజల స్వప్న స్మిత నానోపార్టికల్స్‌పై సవివరంగా తెలియజేశారు. సైన్స్‌లో మహిళలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తక సంపాదకులు వరలక్ష్మి, కుమారి, హేమావతి, సంధ్యను మార్గదర్శకత్వం వహించిన జంతుశాస్త్ర విభాగం లెక్చరర్ డాక్టర్ జి.స్వాతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ టి.సుహాసిని, డాక్టర్ ఎం.అరుణ కుమారి, డాక్టర్ ఎ.శ్రీలక్ష్మి, డాక్టర్ జె. గిరీష్, ఉమా మహేశ్వరి, మునికుమారి, రూన్సీ, లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో కేక్ కట్ చేస్తున్న కృపాలక్ష్మి



పుత్తూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న కుమారస్వామిరెడ్డి



నింద్ర: పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీతోనే పేదలకు న్యాయం

- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు
- పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన నాయకులు

పుత్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.కుమారస్వామిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పుత్తూరులోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందించారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైతిక విలువలతో కూడిన జనరంజక పాలన అందించారన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ప్రజల నడ్డివిరుస్తోందని తెలిపారు. ప్రజలు ఇకనైనా మంచి చేసేదెవరో గుర్తించి, కూటమి ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, పుత్తూరు పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు ఏకాంబరం, అన్నాలోకనాథం, పార్టీ నాయకులు దిలీప్ మొదలి, బాలాజీ, బాలసుబ్రమణ్యం, మనోహర్ రెడ్డి, చిరంజీవియాదవ్, భాస్కర్‌యాదవ్, లక్ష్మణమూర్తి, చిరంజీవి, మునిరత్నం, చిన్నా, మురళీయాదవ్, రాంబతయ్య, దేవేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, సుబ్రమణ్యం, రామూర్తి, వేలాయుధం, కడియాలనాయుడు, గాంధీ, ఉదయ్, శేఖర్, మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజా క్షేత్రంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలి

నగరి: ప్రజాక్షేత్రంలో వైఎస్సార్‌సీపీ ఉన్నత స్థానాన్ని చేరుకోవాలి అని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. స్థానిక నాయకులు బుధవారం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఆర్కేరోజా ఆదేశాల మేరకు మున్సిపల్, మండల పరిధిలోని నాయకులు మున్సిపల్ కన్వీనర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సెంటర్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్లు బాలన్, వెంకటరత్నం రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బీడీ భాస్కర్, వీవర్స్ విభాగం అధ్యక్షులు బాలకృష్ణన్, క్రియాశీలక కార్యదర్శి మురుగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి లీలారామ్, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, డిల్లి, నియోజకవర్గం యువత విభాగం అధ్యక్షులు యువరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు అముద, నాయకులు దయానిధి, గోపాల్‌రెడ్డి, ఇంద్రయ్య, అయ్యప్పన్, భూపాలన్, మోహన్‌రాజ్, యాకోబు, తిరుమలరెడ్డి, ధనపాల్ రెడ్డి, ప్రకాష్, రవికుమార్, కన్నియప్ప, దస్తగిర్, మదు, జగదీష్‌రెడ్డి, గురుమూర్తి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నింద్ర: మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభా, సర్పంచ్ బాబురెడ్డి, మండల కన్వీనర్ వేణురాజు, నాయకులు శివలింగాఅచ్చారి, మునికృష్ణారెడ్డి, దామోదరం, రామచంద్రయ్య పాల్గొన్నారు.



నగరి: కేక్ కట్‌చేసి పంచుకుంటున్న పార్టీ శ్రేణులు

పార్టీ ఆవిర్భావ వేడుకలు

విజయపురం: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు పార్టీ కన్వీనర్ శివరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంటన లాయర్ బాబు, ప్రసన్న, డిల్లీ, కన్నన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు. వడమాలపేట మండలంలో పార్టీ కన్వీనర్ సుబ్రమణ్యం జెండా ఎగరవేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సురేష్‌రాజు, చంద్రాశేఖర్‌రెడ్డి, ఉమాపతి, నందయ్య, గాంధీ పాల్గొన్నారు.



శ్రీ రంగరాజపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కృపాలక్ష్మి



విజయపురంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యం

- నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి

కార్వేటినగరం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని ఆ పార్టీ సమన్వయకర్త కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. బుధవారం పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం వైఎస్సార్ కాంస్య విగ్రహానికి మండల కన్వీనర్ శేఖర్‌రాజు , స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆమె మాట్లాడారు. వైఎస్సార్ సీపీ పాలనలో జగనన్న పారదర్శక పాలన అందించారని, అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా పథకాలు ఫలాలు ఇంటి ముంగిటకే చేరిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా ప్రజలను నిలువు మోసం చేసిందని దుయ్యబట్టారు. జగనన్న పాలనకు, చంద్రబాబు పాలనకు ఉన్న తేడాను ఇప్పటికే ప్రజలు గుర్తించారని, కూటమి పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ శేషాద్రి, వెంకటేష్, సుందర్‌రాజ్, మునికృష్ణ, నందగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, రాజ, శోభన్‌బాబు, పవన్, మురగయ్య, వెంకటస్వామి, పయనిరెడ్డి, మోహనమ్మ, అంబిక, తౌఫీక్‌ఖాన్, రఫీ, ఆశీర్వాదం, ధనశేఖర్, శివప్రకాష్, శేఖర్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో ..

గంగాధర నెల్లూరు: గంగాధరనెల్లూరులో నిర్వహించిన వేడుకల్లో కృపాలక్ష్మి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి, వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ హరిబాబు, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్, మండల సీనియర్ నాయకులు మునిరాజారెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, జగదీష్ బాబు, మోహన్, గౌతమ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: మండల కేంద్రంలోని అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు కృపాలక్ష్మి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి మాట్లాడారు. అనంతరం అన్నదానం చేశారు. మండల కన్వీనర్ మణి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, ఎంపీపీ సరిత, జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయాబాబు, కుప్పయ్య, మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, నాయకులు వర దయ్య, దిలీప్‌రెడ్డి, మణి, కాలప్ప, జనార్ధన్, బాబు, శ్యామ్, హరిరెడ్డి, కుమార్, అశోక్, భూపతిరెడ్డి, ముత్తు, శ్రీధర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాతగుంటలో..

వెదురుకుప్పం: మండలంలోని పాతగుంటలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్పంచులు శిల్ప, భువనేశ్వరి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, ఆపర్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టీ సుబ్రమణ్యం, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బండి హేమసుందర్‌రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజీ, మాజీ సర్పంచులు చిరంజీవి రెడ్డి, గోవిందన్, సచివాలయ కన్వీనర్ వెంకటేశ్, రమణారెడ్డి, వెంరటేశ్, వాసు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండలంలోని రాచపాల్యంలో జెడ్పీటీసీ అన్బలగన్, సర్పంచ్ అయ్యప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. అనంతరం యువత పోరు కార్యక్రమానికి బయలు దేరారు. ఎంపీటీసీ గోవిందరాజ్, షణ్ముగరెడ్డి, సుందరరాజు, విష్ణు, గోపాల్, రవిరెడ్డి, యువకులు పాల్గొన్నారు.

పెనుమూరు మండలంలో..

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి యాదవ్ వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం వేర్వేరుగా నిర్వహించారు. వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, యువత అధ్యక్షుడు ఉమాపతి, లక్ష్మీపతి, కేశవులు రెడ్డి, హరి, యతీశ్వర్‌నాయుడు, మధు, ఆర్.గోపి, రాజేంద్రరెడ్డి, కృష్ణమూర్తి, లీలా పండరినాథ్, నియోజవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిణి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు గోవిందరెడ్డి, నాయకులు దేవరాజులురెడ్డి, దూది శంకర్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆంజనేయులునాయుడు తదితరులు పాల్గొన్నారు.









పెనుమూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, పెనుమూరులో సంబరాలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, వెదురుకుప్పం: పాతగుంటలో..., పాలసముద్రం: పార్టీ జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు, సర్పంచ్ అయ్యప్ప

ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక

నగరి: మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్, అక్రమ వ్యాపారాల నియంత్రణకు నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, సీఐ విక్రమ్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు, వేగ నియంత్రణ కోసం ప్రజల సహకారంతో పలు ప్రాంతాల్లో బుధవారం బారికేడ్లు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయం, స్టేట్ బ్యాంక్ వద్ద మొబైల్ బారికేడ్లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని, టవర్ క్లాక్ జంక్షన్ నుంచి ఓం శక్తి గుడి వైపుగా వెళ్లే తిరుపతి మార్గంలో వెళ్లే బస్సులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు నాగలాపురం రోడ్డు మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. ప్రధాన రహదారుల్లో వన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజలకు సాంకేతికతపైన అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మహిళలపైన అఘాయిత్యాలు, సైబర్ క్రైమ్‌పై త్వరలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు.



బారికేడ్లు ఏర్పాటు చేసిన డీఎస్పీ, సీఐ

అక్రమ వ్యాపారాలు అదుపులోకి తెస్తాం

సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నిఘా పెంచడం ద్వారా డివిజన్ పరిధిలోని మున్సిపాలిటీ, మండలాల్లో గంజాయి వ్యాపారం, వాడకం అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అతి వేగంగా వాహనాలు నడపడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చర్యలు తప్పవన్నారు.

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



సరస్వతీ పూజ చేస్తున్న విద్యార్థులు

కార్వేటినగరం: పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని డీఎం పురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కేశవులు అన్నారు. బుధవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ, భవితకు టెన్త్ క్లాస్‌లో సాధించే మార్కులే బాటలు వేస్తాయన్నారు. పూర్వ విద్యార్థులు సోమసుందరం పిళ్లై, సుధాకర్, బీమయ్య మాట్లాడారు. వార్షికోత్సవ క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సోమసుందరంపిళ్లె, శైలేంద్ర సౌజన్యంతో బహుమతులు అందజేశారు. తొలుత విద్యార్థులు సరస్వతి పూజ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ కమిటీ చైర్మన్ తాగ్యరాజు, పీడీ తిరుమలరాజు, ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతి, సుబ్రమణ్యంరెడ్డి, వెంకటరమణయ్య, ఢిల్లీబాబు, చిన్నయ్యశెట్టి, రాములు, రంజిత్‌కుమార్, సీఆర్‌సీ కార్తికేయన్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై ఇక పోరాటమే



యువత పోరులో కార్వేటినగరం నాయకులు

కార్వేటినగరం: మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ఇక పోరాటం తప్పదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. బుధవారం తిరుపతిలో యువతపోరుకు ఇక్కడ నుంచి బయల్దేరిన వాహనాలకు ఆయన జెండా ఊపి మాట్లాడారు. యువత పోరు పోస్టర్లతో కూటమి ప్రభుత్వ పాలనపై నిరసన వ్యక్తం చేశారు. కన్వీనర్ మాట్లాడుతూ, అధికారం కోసం అడ్డగోలు హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు హామీలను అమలు చేయలేనని చేతులెత్తేసి చంద్రబాబు ప్రజలను దగా చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనపై యువత, ప్రజానీకం ఆగ్రహం ఉందని, ఇకనైనా హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, తౌఫీర్ ఖాన్, పవన్, రఫీ, సుందర్‌రాజ్, అంకయ్య, వెంకటస్వామి, దేశయ్య, శోభన్‌బాబు, ఆశీర్వాదం, శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విద్యార్థులు, టీచర్లు

వెదురుకుప్పం: విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిత ఉంటుందని హెచ్‌ఎం శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో సరస్వతీ పూజ చేయించి మాట్లాడారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బయలాజికల్ టీచర్ ఓం ప్రకాష్ రూ. 10 వేల బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పాలసముద్రం మండలంలో..

పాలసముద్రం: మండలంలోని అన్ని జెడ్పీ హైస్కూళ్లలో బుధవారం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ రాజేంద్రప్రసాద్, గిరిజ, బలిజకండ్రిగ హైస్కూల్ హెచ్‌ఎం రఘు తదితరులు మాట్లాడారు. పదో తరగతి పరీక్షలే భవితకు పునాది అని, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అలకరించారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం జెడ్పీ హైస్కూల్లో బుధవారం టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో సరస్వతీదేవికి పూజలు చేయించారు. హెచ్‌ఎం రాజేంద్రనాయుడు, ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్ మాట్లాడారు. అనంతరం టెన్త్ తరగతి విద్యార్థులు స్కూల్‌కు బీరువాను అందజేశారు. పూర్వ విద్యార్థి తూగుండ్రం మణిగారు మాదిరెడ్డి కుమారుడు రవి రెడ్డి రూ.18 వేలను అందజేశారు. తిరుమల రాజపురం హెచ్‌ఎం సుధాకర్ నాయుడు, టీచర్లు దేవరాజులు, సూర్యకుమారి, జ్యోతి, కల్పన, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

సాక్షి ఎఫెక్ట్..



పారిశుధ్య పనులు చేయిస్తున్న కార్యదర్శి రమేష్

వెదురుకుప్పం: మండలంలోని కాపుమొండివెంగనపల్లె లో పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. బుధవారం సాక్షి దినపత్రికలో ‘గ్రామం దుర్గంధం’ శీర్షికతో ప్రచురించిన కథనంపై రమేష్ స్పందించారు. వీధుల్లో ప్రవహిస్తున్న మురుగునీరు, రోడ్డుపై నిల్వ ఉన్న మురుగును తొలగించారు. మట్టితోలి చదును చేశారు. జేసీబీతో పేడ దిబ్బలను తొలగించారు. వృథా నీటిని వీధుల్లోకి వదలరాదని, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ కన్వీనర్ వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.